بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 24.08.2018 (Telugu)**

# ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బద్రి అనుచరులు హజ్రత్ ఆసిమ్ బిన్ సాబిత్, హజ్రత్ సహల్ బిన్ హునైఫ్ అన్సారి, హజ్రత్ జబ్బార్ బిన్ సఖర్ రిజ్వానుల్లాహ్ అలైహిమ్ అజ్మయీన్‌ల విశ్వాసభరిత సంఘటనల అసక్తికర ప్రస్తావన

*హజ్రత్ అమీరుల్ ముఅమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 24.08.2018 తేదీన - మస్జిద్ మస్జిద్ బైతుల్ ఫుతూహ్-లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. హజ్రత్ ఆసిమ్ బిన్ సాబిత్ ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు. వారి తండ్రి పేరు సాబిత్ బిన్ ఖైస్ గాకా వారి తల్లి పేరు షమూస్ బిన్తె అబూఆమిర్. వారిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ జహష్‌నకు సోదరులుగా చేసిరి. ఉహద్ యుద్ధము సమయమున అవిశ్వాసుల అనూహ్య దాడుల వలన ముస్లిములలో అల్లకల్లోలం ఏర్పడెను. అప్పుడు హజ్రత్ ఆసిమ్ ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వెంట నిలకడగా వుండిరి. వారి సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు మరణమునకు సిద్ధమని వారు బైఅత్ చేసి వుండిరి. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నియమించిన బాణ నిపుణులలో వారొకరు. వారు ఔస్ తెగకు చెందినవారు. బదర్ యుద్ధములో కూడ వారు పాల్గొనిరి. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ అనుచరులను ఇట్లడిగిరి. శత్రువులతో మీరు తారసపడ్డప్పుడు ఎలా యుద్ధము చేయుదురు? హజ్రత్ ఆసిమ్ ఇట్లు వేడుకొనిరి. ఓ దైవ ప్రవక్త ఒక జాతి మాకు సమీపమునకు చేరగా బాణములు వారిని చేధించినచో మేము బాణములు విసురుతాము. వారింకా సమీపమునకు చేరినప్పుడు వారిపై రాళ్ళు విసరగలిగినచో మేము వారిపై రాళ్లు విసురుతాము. వారింకా సమీపమునకు చేరినప్పుడు వారిపై బర్ఛీలు విసరగలిగినచో మేము బర్ఛీలు విసురుతాము. బర్ఛీలు విరిగినచో ఖడ్గములతో మేము వారిని హతమార్చెదము. బదులుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. అవును, యుద్ధము ఇలాగే చేయబడును. కనుక ఎవరైనా యుద్ధము చేసినచో ఆసిమ్ చెప్పన పద్ధతిలో యుద్ధము చేయవలెను.

మరో కథనములో ఇట్లు గలదు. హజ్రత్ అలీ రజియల్లాహు అన్హు ఉహద్ రోజున తమ ఖడ్గముతో తిరిగి వచ్చిరి. చాలా సమయము వరకు యుద్ధము చేసినందున అది వంగిపోయి వుండెను. హజ్రత్ ఫాతిమాతో హజ్రత్ అలీ ఇట్లనిరి. ఈ ప్రశంసనీయమైన ఖడ్గమును దాచి పెట్టుము. ఇది యుద్ధ మైదానములో చాలా పనికి వచ్చినది. బదులుగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేడు నీవు గొప్పగా యుద్ధము చేసినచో సహల్ బిన్ హునైఫ్, అబూదజానా, ఆసిమ్ బిన్ సాబిత్, హారిస్ బిన్ సమ్మ కూడ నేడు గొప్పగా యుద్ధము చేసినారు.

హిజ్రి 4వ సం॥ సిఫర్ నెలలో ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు అజల్, ఖారహ్‌కు చెందిన కొందరు వ్యక్తులు హాజరై ఇట్లు వేడుకొనిరి. మా జాతులలో చాలా మంది ఇస్లాం పట్ల ఆకర్షితులైనారు. కనుక మీరు సల్లల్లాహు అలైహి వసల్లం మమ్ములను ముస్లిములుగా మార్చుటకు మాకు ఇస్లాం బోధించుటకు కొందరిని మాతో పంపండి! ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పది మందితో కూడిన ఒక బృందమును ఆసిమ్ బిన్ సాబిత్ నాయకత్వములో వారితో పంపిరి. కాని వీరు అసత్యులై యుండిరి. బనూ లిహ్యాన్ రెచ్చగొడ్డడంతో వీరు మదీనా వచ్చిరి. వారు తమ నాయకుడు సుఫ్యాన్ బిన్ ఖాలిద్ హత్యకు ప్రతీకారము తీర్చుకొనుటకు ఈ కుట్ర పన్నిరి. ఈ సాకుతో ముస్లిములు మదీనా నుండి బయటకు రాగానే వారిపై దాడి చేయాలని భావించిరి. బనూ లిహ్యాన్ వారు ఈ సేవ చేసినందుకు అజల్ ఖారహ్ ప్రజలకు ఎన్నో ఒంటెలను బహుమానముగా ప్రకటించిరి. అజల్ ఖారహ్‌కు చెందిన ఈ మోసగాళ్లు అస్ఫాన్ మక్కాకు మధ్యకు చేరుకోగానే ముస్లిములు మాతో వస్తున్నారు, మీరు వచ్చి వారిని హతమార్చగలరని బనూ లిహ్యాన్ వారికి రహస్యముగా సమాచారము పంపిరి. కనుక బనూ లిహ్యాన్‌కు చెందిన రెండు వందల మంది యువకులలో వంద మంది బాణ నిపుణులు ముస్లిములను వెంబడించుచు రజీ అనే

ప్రాంతములో వారిని చుట్టుముట్టిరి. ఆసిమ్ మరియు వారి బృంద సభ్యులు యుద్ధము చేయుచు తుదకు అమరులైరి. ఖురైషీయులకు ఆసిమ్ అమరుడైనాడని తెలియగా వారు రజీ వైపునకు కొందరు ప్రత్యేక వక్తులను పంపి ఆసిమ్ తల లేదా శరరీములోని ఏదేని ఒక అవయవము కోసి తీసుకొని రావలెనని గట్టిగా చెప్పిరి. తద్వారా తమకు సంతృప్తి కలిగి ప్రతీకారము చల్లారునని అనిరి. ఎందుకనగా ఆసిమ్ బదర్ యుద్ధములో ఖురైషీయుల పెద్ద నాయకున్ని హతమార్చిరి. కాని తేనె టీగలు, పటకారులు (జంబూర్) వారి పార్థివదేహానికి రక్షణగా వున్నందున వారు తమ దురుద్దేశములో సఫలము కాలేకపోయిరి.

మరో కథనములో ఇట్లు గలదు. హ్రజత్ ఆసిమ్ శత్రువులపై బాణములు విసురుచుండగా ఈ కవిత్వము చదువుచుండిరి. దాని అనువాదమిట్లు గలదు. మరణము తప్పదు. జీవితము తాత్కాలికమైనది. మానవుని గురించి అల్లాహ్ తఆలా నిర్ణయించినదే జరిగి తీరును. ఆ మానవుడు కూడ ఆ నిర్ణయమును స్వీకరించవలెను. హ్రజత్ ఆసిమ్ బాణములు ముగిసిపోయినప్పుడు వారు బర్ఛీతో యుద్ధము చేయసాగిరి. బర్ఛీ కూడ విరిగిపోగా ఖడ్గము పట్టుకొనిరి. వారిలా యుద్ధము చేయుచు ప్రాణాలర్పించిరి.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. రెండవ అనుచరులు హ్రజత్ సహల్ బిన్ హునైఫ్ అన్సారి గురించి ఇప్పుడు ప్రస్తావింతును. వారి తండ్రి పేరు హునైఫ్. వారి తల్లి పేరు హింద్ బిన్తె రాఫి. వారి తల్లి తరపున వారికిద్దరు సోదరులుండిరి. అబ్దుల్లాహ్, నూమాన్. వారి సంతానములో అసద్, ఉస్మాన్, సాద్ యుండిరి. హ్రజత్ సహల్ సంతానము మదీనా, బగ్దాద్‌లో నివాసముండెను. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని హ్రజత్ అలీకి సోదరులుగా చేసిరి. వారు బదర్ యుద్ధముతో సహా అన్ని యుద్ధములలో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. హ్రజత్ సహల్ బిన్ హునైఫ్ చాలా గొప్ప అనుచరులు. కాని వారి ఆర్థిక స్థితి గట్టిగా లేకుండెను. ఇబ్నె అయినా కథనము ప్రకారము బనూ నజీర్ ధనములో హ్రజత్ సహల్ బిన్ హునైఫ్, హ్రజత్ అబూదజానాకు తప్ప మరెవరికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం భాగమివ్వలేదు. ఎందుకనగా వీరిద్దరు ఆర్థికంగా దీని స్థితిలో వుండిరి.

ఉహద్ రోజున స్థిరముగా నిలిచిన గొప్ప అనుచరులలో హ్రజత్ సహల్ బిన్ హునైఫ్ కూడ వుండిరి. ఆ రోజు మరణింతుమని వారు ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంతో బైఅత్ చేసిరి. శత్రువుల తీవ్ర దాడుల వలన ముస్లిములు చెల్లాచెదురైనప్పుడు వారు రజియల్లాహు అన్హు ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు రక్షణ కవచంగా నిలబడిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. نبلوا سهلا فانه سهل సహల్‌నకు బాణములు అందివ్వండి. ఎందుకనగా బాణములు విసురుట అతనికి సులభం. బనూ నజీర్‌ను చుట్టు ముట్టిన రోజులలో బాణములు విసరుటలో సుశిక్షుతులైన గజూల్ ఒక బృందమును తీసుకొని ముస్లిములను హతమార్చుటకు బయలు దేరెను. హ్రజత్ అలీ సమయభావముతో అతన్ని హతమార్చిరి. అతని వెంట వున్న వ్యక్తులు పారిపోయిరి. వారిని పట్టుకొనుటకు హ్రజత్ అలీ నాయకత్వములోనే ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం పది మందితో కూడిన ఒక బృందమును పంపిరి. వారు వారిని వెంబడించి హతమార్చిరి. ఎందుకనగా వారు యుద్ధము కొరకు, గుప్తముగా హత్య చేయుటకు బయలు దేరిరి. హ్రజత్ అలీతో కలిసి వెళ్ళిన బృందములో హ్రజత్ అబూదుజానా, హ్రజత్ సహల్ బిన్ హునైఫ్ కూడ యుండిరి. ఖైబర్ విజయము తరువాత ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సైన్యము వాదియుల్ ఖురాకు చేరినప్పుడు యూదులు యుద్ధము చేయుటకు సిద్ధముగా యుండిరి. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తక్షణమే సిద్ధము కావలెనని ఆదేశించిరి. హ్రజత్ సాద్ బిన్ ఉబాదహ్‌కు పతాకము అందించిరి. మరొకటి హ్రజత్ ఖబ్బాబ్ బిన్ మున్జిర్, రెండవది హ్రజత్ సహల్ బిన్ హునైఫ్ రజియల్లాహు అన్హునకు మూడవది హ్రజత్ ఇబాద్ బిన్ బషర్‌నకు అందించిరి. ఈ యుద్ధ ఫలితముగా ఆ ప్రాంతము మొత్తం ఇస్లాంలో చేరెను.

హ్రజత్ సహల్ బిన్ హునైఫ్ ఇట్లు ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్నుద్దేశించి ఇట్లనిరి. నీవు మక్కా కొరకు నా దూతవు. నీవు అక్కడికి చేరుకొని నా సలాం అందించుము. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మీకు మూడు విషయములు ఆదేశించుచున్నారని వారికి తెలుపుము. తమ తాత ముత్తాతల పేరున ప్రమాణములు చేయకుము. మీరు మలమూత్రాలకు కూర్చున్నప్పుడు మీ ముఖము లేదా వీపు

ఖిబ్లా వైపు వుండకూడదు. ఉత్తరము లేదా దక్షిణాన కూర్చోవలెను. ఇలాగే మూత్ర విసర్జన తరువాత పరిశుభ్రతకు పేడ లేదా ఎముకను ఉపయోగించరాదని మూడవ ఉపదేశమిచ్చిరి.

హజ్రత్ అలీ రజియల్లాహు అన్హు బైఅత్ చేయబడినప్పుడు హజ్రత్ సహల్ ప్రక్కనే వుండిరి. హజ్రత్ అలీ బస్రాకు బయలు దేరినప్పుడు హజ్రత్ సహల్‌ను తన స్థానములో నియమించిరి. వారు హజ్రత్ అలీతో కలిసి సఫ్ఫైన్ యుద్ధములో పాల్గొనిరి. హజ్రత్ అలీ వారిని ఫారిస్ నగరములకు గవర్నరుగా నియమించిరి. సఫ్ఫైన్ యుద్ధము నుండి తిరిగి వచ్చుచుండగా కూఫాలో హిజ్రి 38వ సం॥లో హజ్రత్ సహల్ బిన్ హునైఫ్ మృతి చెందిరి. వారి అంత్యక్రియ ప్రార్థన హజ్రత్ అలీ చదివించిరి. హజ్రత్ హనష్ బిన్ ముఅత్తర్ ఇట్లనిరి. హజ్రత్ సహల్ బైన్ హునైఫ్ మృతి చెందినప్పుడు హజ్రత్ అలీ రజియల్లాహు అన్హు వారి అంత్యక్రియ ప్రార్థన చదివించుటకు మైదానమునకు చేరుకొనిరి. హజ్రత్ అలీ ఆరు తక్బీర్లు పలికిరి. ఇది కొందరికి నచ్చలేదు. అప్పుడు వీరు బద్రి అనుచరులని వారు ప్రజలకు తెలిపిరి. వారి జనాజ జుబానా ప్రాంతమునకు చేరినప్పుడు హజ్రత్ ఖర్జ బిన్ కాబ్ తమ పలువురు స్నేహితులతో మాకు ఎదురుపడిరి. హజ్రత్ సహల్ జనాజ ప్రార్థనలో మేము పాల్గొనలేకపోయామని వారు హజ్రత్ అలీని వేడుకొనిరి. జనాజ నమాజ్ చదువుకుటకు హజ్రత్ అలీ వారికి అనుమతినిచ్చిరి. వారు హజ్రత్ ఖర్జ నాయకత్వములో హజ్రత్ సహల్ జనాజ నమాజ్ చదివిరి.

మూడవ అనుచరుడు హజ్రత్ జబ్బార్ బిన్ సఖర్ గురించి ఇప్పుడు ప్రస్తావన జరుగును. వీరు సఖర్ బిన్ ఉమయ్య కుమారులు. హజ్రత్ జబ్బార్ 70 మంది అన్సార్లతో పాటు బైఅతె ఉఖ్బా సానియాలో పాల్గొనిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ జబ్బార్ మరియు హజ్రత్ మిఖ్దాద్ బిన్ అమర్ మధ్య సోదరభావము ఏర్పరచిరి. బదర్ యుద్ధము సమయమున వారి వయసు 32 సం॥లుండెను. ఖారిస్ అనగా ఖర్జూరముల పంటలను అంచనా వేయుటకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని ఖైబర్ మొ॥ ప్రాంతములకు పంపేవారు. వారు హజ్రత్ ఉస్మాన్ ఖిలాఫత్ హయాంలో హిజ్రి 30వ సం॥ మదీనాలో మృతి చెందిరి. మరణము సందర్భమున వారి వయసు 62 సం॥లుండెను. హజ్రత్ జబ్బార్ బదర్, ఉహద్, ఖందక్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి.

బదర్ యుద్ధము రోజున ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ప్రార్థన చేసిరి. اللهم اكفنى نوفل ابن خويلد అనగా అన్యారాధకుల నాయకుడైన నౌఫల్ బిన్ ఖువైలద్‌ను ఎదురించుటకు నాకు శక్తినివ్వుము. ఒక కథనము ప్రకారము హజ్రత్ జబ్బార్ బిన్ సఖర్ అతన్ని బంధించి వుండెను. హజ్రత్ అలీ అతని వద్దకు వచ్చి అతన్ని హతమార్చెను. నౌఫల్ గురించి ఏమైనా సమాచారము గలదా అని వారు సల్లల్లాహు అలైహి వసల్లం వాకబు చేయగా నేను అతన్ని హతమార్చితినని హజ్రత్ అలీ సమాధానమిచ్చిరి. నా ప్రార్థన ఆమోదించిన అల్లాహ్‌కే సకల సంకీర్తనములని వారు సల్లల్లాహు అలైహి వసల్లం దుఆ చేసిరి.

మరో కథనములో ఇట్లు గలదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనా ప్రస్థానము చేసినప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం తన గృహములో నివాసముండవలెనని ప్రతి ఒక్క ముస్లిం ఆశించెను. దీని గురించి చాలా కథనములు గలవు. నా ఒంటె ఎక్కడ కూర్చొనునో అదే నా నివాస స్థలమని వారు సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. మదీనా వీధులను దాటుచు ఇప్పుడు మస్జిదె నబ్వీ తలుపు వున్న చోట ఒంటె కూర్చొనెను. బనూ సల్మా వీధిలో ఒంటె ఆగుననే ఆశాభావంతో హజ్రత్ జబ్బార్ బిన్ సఖర్ ఒంటెను లేపుటకు ప్రయత్నించిరి. కాని అది లేవలేదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దిగి ఇన్షాఅల్లాహ్ ఇక్కడ మా నివాసముండునని తెలిపి ఈ సూక్తిని పఠించిరి. وَقُل رَّبِّ أَنزِلْنِي مُنزَلًا مُّبَارَكًا وَأَنتَ خَيْرُ الْمُنزِلِينَ అనగా ఓ నా పోషకుడా! శుభములు గల దిగుచోట నన్ను నీవు దింపుము. దింపువారందరిలో నీవు ఉత్తముడవు. అనంతరం రసూలుల్లాహ్ ఇట్లనిరి. అందరికంటే దగ్గర ఎవరున్నారు. హజ్రత్ అబూ అయ్యూబ్ అన్సారి ఇట్లు వేడుకొనిరి. ఓ రసూలుల్లాహ్! ఇది నా గృహము. ఇది నా తలుపు. మేము మీ ప్రయాణ సామాగ్రి లోపల పెట్టినాము. సరే మా విశ్రాంతి కొరకు ఏర్పాట్లు చేయండని వారనిరి. వారు వెళ్లి వారి విశ్రాంతి కొరకు తగిన ఏర్పాట్లు చేసిరి.

ముస్లిములతో తీవ్ర శత్రుత్వము పెంచుకున్న షాస్ బిన్ ఖైస్ ఒక రోజు పరస్పరం ఆప్యాయతతో

మాట్లాడుకుంటున్న ముస్లిముల సమూహము వద్ద నుండి వెళ్లెను. ముస్లిముల పరస్పర ప్రేమానురాగమును చూచి అతను ఆగ్రహానికి లోనయ్యెను. షాస్ బిన్ ఖైస్ ఇట్లనెను. బనూ ఖైల నాయకులు ఈ ప్రాంతములో కూర్చున్నారు. వీరి నాయకులు పరస్పరం ఐక్యముగా వున్నంత కాలం మాకు శాంతి కలుగదు. కనుక అతను ఒక యూదుడైన యువకున్ని నియమించి ఇట్లనెను. అతడు వారి వద్ద కూర్చొని బుఆస్ యుద్ధపు విషయములు ప్రస్తావించుచు ఒకరు మరొకరికి వ్యతిరేకంగా పలికిన అప్పటి కవిత్వములు వినిపించుము. అతడు అలాగే చేసెను. అతని ఈ కుట్ర సఫలమయ్యెను. పరస్పరం ఆప్యాయతతో మాట్లాడుకుంటున్న వారు పరస్పరం కోపముతో మాట్లాడుకోసాగిరి. తుదకు ఇద్దరు వ్యక్తులు అనగా హజ్రత్ ఔస్ బిన్ ఖైజీ మరియు హజ్రత్ జబ్బార్ బిన్ సఖర్ పరస్పరం ఆగ్రహానికి లోనై నీవు తలచినచో ఇప్పుడే యుద్ధము మొదలు పెడదామని సవాలు విసురుకొనిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఈ విషయము తెలియగా వారు ఔస్, ఖజ్రజ్ వద్దకు వచ్చిరి. వారితో పాటు ముహాజిరులైన అనుచరులు కూడ వుండిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ ముస్లిం వర్గీయులారా! అల్లాహ్‌తో భయపడుము. అల్లాహ్‌తో భయపడుము. నేను మీలో వున్నను మీరు మూర్ఖత్వపు (ఇస్లాం కంటే పూర్వపు) ప్రకటనలు చేస్తారా? అల్లాహ్ మీకు ఇస్లాం ప్రసాదించెను. దీని ద్వారా మీకు గౌరవము అందించెను. మూర్ఖత్వమును మీ నుండి దూరము చేసెను. ఇదొక షైతానీ సందేహము, శత్రువు మోసమని అనుచరులు గ్రహించిరి. కనుక వారు ఆయుధములు విసిరివేసి, రోధించుచు ఔస్, ఖజ్రజ్ సభ్యులు ఆలింగనం చేసుకొనసాగిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం విధేయతను స్వీకరించుచు తలవంచి తిరిగి వచ్చిరి. వారి శత్రువు అయిన షాస్ బిన్ ఖైస్ రేపిన అగ్ని చల్లారెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఆ అనుచరుల స్థితి ఇట్లుండెను. ఒక సారి షైతాన్ కుట్రకు మోసపోయినా మీరెందుకు మూర్ఖత్వములోకి తిరిగి పోవుచున్నారని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పగానే తక్షణమే పశ్చత్తాపపడి, సంధి వైపు అడుగులు వేసి ప్రేమానురాగము, సోదరభావమును వ్యక్తపరచిరి. వారిలా ఆదర్శముగా వుండిరి. నేడు చిన్న చిన్న విషయము వలన బూటకపు మర్యాదలు, అహంకారములకు గురయ్యేవారి కొరకు కూడ ఇది ఆదర్శము. పరస్పరం రక్త పిశాచులై యుద్ధములు చేయువారు సోదరులుగా మారినప్పుడు ఒకే కలిమా చదివేవారే గాక ఒకే జమాఅత్‌లో పుట్టిన వారెందకు తమ అహంకారములను విడిచిపెట్టలేరు. బూటకపు అహంకారముల వలన ఏర్పడిన వివాదములతో కూడిన అనేక విషయములు నా దృష్టికి వస్తుంటాయి. మేము మా వంశములో వివాహ సంబంధము చేసుకోదలచినాము, కాని వంశపరంపర వివాదములు, పెద్దల వలన ఆ వివాహ సంబంధములు కుదరడం లేదని చాలా మంది నవయువకులు నాకు వ్రాస్తారు. అల్లాహ్ తఆలా ఇటువంటి ప్రేమానురాగమును బోధించినాడా, ఐక్యతను సూచించినాడా, ఒకే జాతిగా చేసినాడా అని వీరు ఆలోచించవలెను. మనము సంఘటితంగా వుండవలెను. బూటకపు గర్వములకు మరల పాల్పడకూడదు. అల్లాహ్ తఆలా అందరికి సద్బుద్ధి ప్రసాదించుగాక!

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

..................................................................

..................................................................

..................................................................